క్లుప్తంగా

రేపు టంగుటూరులో కలెక్టర్ స్పందన

టంగుటూరు: టంగుటూరులోని కొండపి రోడ్డులో ఉన్న సీవీఆర్ కళ్యాణ మండపంలో ఈ నెల 10వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టర్ దినేష్ కుమార్ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని తహసీల్దార్ సంజీవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరవుతారు. మండలంలోని ప్రజలంతా వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్పందన కార్యక్రమంలో ఇచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

నేటి నుంచి జగనన్నకు చెబుదాం

వెలిగండ్ల: మండలంలో ఈ నెల 9 నుంచి 23వ తేదీ వరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తాతపూడి సుకుమార్ తెలిపారు. ఈనెల 9వ తేదీన వెలిగండ్ల, 10న మొగుళ్లూరు, 14 మరపగుంట్ల, 15 కంకణంపాడు, 16న రామగోపాలపురం, 17 గన్నవరం, 18 కోటాలపల్లి, 21 హుస్సేన్‌పురం, 22న ఇమ్మడి చెరువు, 23న గుడిపాటిపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో కార్యక్రమం జరుగుతుందన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బంద్ విజయవంతం

కందుకూరు రూరల్: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలని, కడప జిల్లా ఉక్కు పరిశ్రమను వెంటనే నిర్మించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ బుధవారం నిర్వహించారు. కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు బంద్ చేయించారు. పట్టణ కార్యదర్శి ఎం.శ్రీహర్ష, నాయకులు జీవన్, మురళీ, బన్నీ, మధు, తదితరులు పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ డీఎం

కందుకూరు: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పెద్దన్నశెట్టి బుధవారం తెలిపారు. కార్యక్రమంలో ఉదయం 11 గంటల నుంచి 12గంటల వరకు జరుగుతుందని, ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్టీసీ అభివృద్ధి సలహాలు, సూచనలు చేయాలని, అలాగే సమస్యలు చెప్పాలని ఆయన సూచించారు. డీఎంతో సమస్యలు చెప్పుకునేందుకు 9959225698 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

జరుగుమల్లి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జరుగుమల్లి గ్రంథపాలకురాలు లక్ష్మీ నరసమ్మ తెలిపారు. 14 న గ్రంథాలయ ప్రారంభోత్సవ వేడుకలు, బాలల దినోత్సవ వేడుకలు, 15 న పుస్తక ప్రదర్శన, 17 న కవి సమ్మేళనం, రచయితల సందేశాలు, సెమినార్లు, 18 న విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, చిత్ర లేఖనం, క్విజ్, వివిధ క్రీడల పోటీలు, 19న మహిళా దినోత్సవ వేడుకలు, స్వీయ పఠనం, చదవడం మాకిష్టం కార్యక్రమాలు జరుగుతాయని గ్రంథపాలకురాలు తెలిపారు. వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

మెకానిక్ కుటుంబానికి చేయూత


నగదు అందచేస్తున్న మెకానిక్‌లు

ఉలవపాడు: ఉలవపాడుకు చెందిన బైక్ మెకానిక్ సుల్తాన్ బాషా బుధవారం మృతి చెందాడు. తోటి మెకానిక్ మృతి చెందడంతో ఉలవపాడులోని మెకానిక్ లు అందరూ కలసి వారి కుటుంబసభ్యులకు మటి ఖర్చుల నిమిత్తం రూ.11000 అందించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని తెలిపారు. ఉలవపాడు బైక్ మెకానిక్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

టంగుటూరులో 51.2 మి.మీ వర్షపాతం


టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీలో వర్షపు నీటితో జలమయం అయిన రోడ్డు

టంగుటూరు: టంగుటూరు మండలంలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న పోతుల చెంచయ్య వెస్టు కాలనీలో రోడ్ల పైకి, ఇళ్లలోకి వర్షపు నీరు చేరాయి. ఈ వర్షంతో పొగాకు, శనగ, మిర్చి, తదితర పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని వ్యవసాయాధికారిణి స్వర్ణలత తెలిపారు. మండలంలో 51.2 మి. మీ వర్షపాతం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.


పామూరు నుంచి బస్సు యాత్రకు వెళుతున్న పార్టీ నేతలు


పీసీపల్లి: బస్సు యాత్రకు వెళుతున్న నేతలు.

బస్సుయాత్రకు తరలిన పార్టీ శ్రేణులు

వెలిగండ్ల: కనిగిరిలో జరిగిన సామాజిక సాధికార యాత్రకు మండలం నుంచి భారీగా తరలివిచ్చారు. 143 వాహనాలు, 240 ద్విచక్రవాహనాల్లో కనిగిరికి వెళ్లారు.

హనుమంతునిపాడు: బస్సు యాత్రకు మండలంలోని హనుమంతాపురం, హనునుమంతునిపాడు, గాయంవారిపల్లి, వేములపాడు, నందనవనం, సీతారాంపురం, కూటాగుండ్ల, ముప్పాళ్లపాడు, వాలిచర్ల, తిమ్మారెడ్డిపల్లి, దాసరిపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల నుంచి 50 వాహనాల్లో సభకు తరలివెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో తరలివచ్చారు. యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి.గురుప్రసాదు, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఇతర నాయకులు తరలివెళ్లారు.

సీఎస్‌పురం (పామూరు): సామాజిక సాధికార బస్ యాత్రకు సీఎస్‌పురంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి తరలివెళ్లారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య ఆధ్వర్యంలో 145 వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వైస్ ఎంపీపీలు భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యం.అటీలయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, చిరంజీవి పాల్గొన్నారు.


హనుమంతాపురం నుంచి యాత్రకు తరలిన ప్రజలు

పామూరు: కనిగిరిలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు పామూరుతో పాటు మండలంలోని 25 గ్రామ పంచాయతీల నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో 250 వాహనాల్లో తరలివెళ్లారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్‌చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా తదితరులు ఉన్నారు.

పీసీపల్లి: కనిగిరి సామాజిక సాధికార బస్సు యాత్రకు మండలం నుంచి భారీగా నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. మురుగమ్మి, జంగాలపల్లి గ్రామాల నుంచి సర్పంచ్ నల్లగంగుల సుబ్బరత్నమ్మ, యువ నాయకుడు నల్లగంగుల శ్రీను ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

నేటి నుంచి వై ఏపీ నీడ్స్ జగన్

కందుకూరు: పట్టణంలో గురువారం నుంచి పట్టణంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి లబ్ధిదారుడిని కలిసి వారికి ప్రభుత్వం చేసిన మేలును తెలియజేస్తామన్నారు. దీనిలో భాగంగా 9వ బూడిదపాలెం సచివాలయం పరిధిలో, 11వ సంతోష్‌నగర్ సచివాలయం, 14,15 తేదీల్లో కోటారెడ్డినగర్ ఒకటి, రెండవ సచివాలయాల పరిధిలో కార్యక్రమం జరుగుతుందన్నారు. 16,17వ తేదీల్లో కోటివారిస్ట్రీట్ ఒకటి, రెండవ సచివాలయాలు, 20వ తేదీ శ్రీనగర్ కాలనీ, 21వ తేదీ శ్రీరామకాలనీ, 23వ తేదీ తూర్పువడ్డెపాలెం, 24వ తేదీ గుర్రంవారిపాలెం సచివాలయాల పరిధిలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకు సంక్షేమ పథకాల లబ్ధిదారుల బోర్డును డిస్‌ప్లే చేయడం, సాయంత్రం పార్టీ అధ్యక్షుడు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాల వల్ల జరిగిన మేలును వివరిస్తామన్నారు. జేసీఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, రాష్ట్ర యువజన కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌బాబు, స్కంధపురి జనార్దనస్వామి దేవస్థాన చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, వక్ఫ్‌బోర్డు సభ్యులు షేక్ సంధాని, రోడ్డు, భవనాల డైరెక్టర్ జాజుల రజనీ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

నేడు కొండపి–1 సచివాలయంలో వై నీడ్స్ జగన్ కార్యక్రమం

కొండపి (సింగరాయకొండ): కొండపి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం–1 లో గురువారం వైనీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 10వ తేదీ కొండపి–2 లో, 14న మూగచింతల, 15న చిన్న కళ్లగుంట, 16న పెద్ద కళ్లగుంట, 17న పెరిదేపి, 20న ఇలవర, 21న కే ఉప్పలపాడు, 22న వెన్నూరు, 23న చోడవరం గ్రామ సచివాలయం వద్ద ఈ కార్యక్రమం జరగనున్నట్లు ఆయన వివరించారు.

నేడు సింగరాయకొండ–1 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్

సింగరాయకొండ: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం–1 లో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో షేక్ జమీఉల్లా తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 10వ తేదీ సింగరాయకొండ–2 లో, 14న సింగరాయకొండ–3, 15న సింగరాయకొండ–4 లో, 16న పాకల–1 లో, 17న పాకల–2 లో, 20న మూలగుంటపాడు–1 లో, 21న మూలగుంటపాడు–2 లో, 22న కనుమళ్లలో, కలికవాయలో 23వ తేదీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

నేడు వై ఏపీ నీడ్స్ జగన్ ప్రదర్శన బోర్డులు ప్రారంభం

టంగుటూరు: టంగుటూరు 1వ సచివాలయంలో సంక్షేమ పథకాలకి సంబంధించి ప్రదర్శన బోర్డులు, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సాయంత్రం 3 గంటలకు ప్రారంభం అవుతుందని ఎంపీడీఓ రత్నజ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఆ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలన్నారు. ప్రతి ఒక్క వలంటీరు తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.

ఎంపీ మాగుంటను కలిసిన పామర్తి

సింగరాయకొండ: పాతసింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరశింహస్వామి దేవస్థాన చైర్మన్ పామర్తి మాధవరావు, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని ఒంగోలు లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ పామర్తి మాధవరావు మాట్లాడుతూ ఆలయంలో దాతల సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, భక్తులు ఎండ వేడిని తట్టుకుని మెట్లు ఎక్కడానికి వీలుగా దక్షిణం వైపున ఉన్న మెట్లపై రేకులతో షెల్టరు ఏర్పాటు చేయాలని దీనికి సుమారు రూ.14.50 లక్షలు ఖర్చవుతుందని వివరించారు. దీనిపై ఎంపీ మాగుంట మాట్లాడుతూ మెట్లపై రేకులతో షెల్టరు ఏర్పాటు చేయటానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆలయ మర్యాదలతో ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శ్రీ లక్ష్మీనరశింహాచార్యులు ఎంపీ మాగుంటను ఆశీర్వదించి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఎంపీ మాగుంటను మర్యాద పూర్వకంగా కలిసిన దేవస్థాన కమిటీ సభ్యులు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు


ప్రతిష్ఠా విగ్రహాలకు పూజలు

పీసీపల్లి: మండల పరిధిలోని శంకరాపురంలో జరుగుతున్న సీతాలక్ష్మణ హనుమత్ సమేత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు రెండో రోజుకు చేరాయి. బుధవారం రెండో రోజు సందర్భంగా ప్రాతఃకాలపు పూజ, గ్రామోత్సవం, యంత్రాలకు అభిషేకం, గణపతి హోమం, వాస్తుపూజ, చండీ హోమం, గ్రామబలులు తదితర పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

సుబ్బరాజు మృతి తీరని లోటు

గుడ్లూరు: వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకుడు, గ్రామ సర్పంచ్ పూసపాటి సుబ్బరాజు మృతి పార్టీ తనకు వ్యక్తిగతంగా తీరని లోటని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. పొట్లూరులో సుబ్బరాజు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మంచి నాయకున్ని కోల్పోయామన్నారు. సుబ్బరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం సుబ్బరాజు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగాఅండగా ఉంటామని భరోసా కల్పించారు. హైదరాబాద్ గ్రీన్ సిటీ చైర్మన్ కొండరాజు సుబ్బరాజు, సీపీ నాయకులుపాల్గొన్నారు.


సుబ్బరాజు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

శనగ నూతన వంగడాలపై అవగాహన

కందుకూరు రూరల్: కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద ఎస్సీ రైతులకు శనగ పంటలో నూతన వంగడాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే హెడ్ జి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ శనగలో నూతనంగా విడుదలైన నంద్యాల గ్రామ్–49, నంద్యాల గ్రామ్–776 రకాల ప్రదర్శనా క్షేత్రాల నిర్వహణలో భాగంగా ఇచ్చామన్నారు. విత్తే ముందు విత్తనాలను విటావాక్స్ పవర్ అనే మందుతో కిలో విత్తనానికి 1.5 గ్రాములతో విత్తనశుద్ధి చేసుకొని విత్తుకోవాలని తెలిపారు. శాస్త్రవేత్తలు ముఖాముఖి నిర్వహించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. పొగాకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ అనూరాధ, డాక్టర్ గంగాధర్, కేవీకే సిబ్బంది దీప్తి, అశ్విని, జ్యోతిర్మయి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రసాద్‌బాబు

కాలం చెల్లిన మద్యం ధ్వంసం


కాలం చెల్లిన మద్యం పారబోస్తున్న ఎక్సైజ్ ఎస్సై దేవిక

సింగరాయకొండ: మండల కేంద్రంలోని రెండు బ్రాందీ షాపుల్లో బుధవారం తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ ఎస్సై ఎం.దేవిక కాలం చెల్లిన బ్రీజర్ బ్రాండ్ బీర్ బాటిల్స్‌ను తన సిబ్బంది సహకారంతో బాటిల్స్ సీల్ తీసి అందులోని మందును పారబోశారు. ఎక్సైజ్ ఎస్సై దేవిక మాట్లాడుతూ రెండు రోజులుగా మండలంలోని లైసెన్స్ ప్రభుత్వ బ్రాంది షాపులు తనిఖీలు చేశామన్నారు. కందుకూరు రోడ్డు సెంటర్, ప్రశాంతి థియేటర్ సెంటర్ లోని బ్రాందీ షాపుల్లో ఉన్న మొత్తం 82 బ్రీజర్ బాటిల్స్ పారబోశామని ఆమె వివరించారు. జిల్లా డిపో మేనేజర్ ఆవులయ్య ఆదేశాల ప్రకారం కాలం చెల్లిన బాటిల్స్ తొలగించినట్లు ఆమె వివరించారు.

వ్యవసాయ సహకార సొసైటీ తనిఖీ

గుడ్లూరు: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీని జిల్లా సహకార అధికారి డి.సుధాభారతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో నగదు పుస్తకాలు, ఎల్‌టీ లోను లెడ్జర్లు, రసీదు పుస్తకాలు, రికార్డులు, రిజిస్టర్లను, నగదు నిల్వ రికార్డులు పరిశీలించారు. సొసైటీలో రికార్డులన్నీ సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా రైతులు ప్రయోజనాల కోసం అనేక రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండిస్తున్న ధాన్యాన్ని సహకార సంఘం ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. ఆమె వెంట సహాయ సహకార అధికారి కె.రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.వేణుగోపాల్, సంఘ ఆడిటర్ ప్రేమ్‌కుమార్, సొసైటీ కార్యనిర్వాహణాధికారి జి.కోటేశ్వరరావు ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అధికారి సుధాభారతి

రైతుల ప్రయోజనాలే లక్ష్యం

గుడ్లూరు: రైతు ప్రయోజనాలే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖాధికారి సుబ్బారెడ్డి అన్నారు. మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కొత్తపేటకు వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్షన్ పాయింట్, కోల్డ్ గదులను వారు బుధవారం పరిశీలించారు. రెండింటి నిర్మాణాలు ఎంత వరకు పూర్తి అయ్యాయే స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులు పండించిన వివిధ రకాల పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చే వరకు వాటిని నిల్వ చేసుకోవడానికి రూ.15లక్షలతో కలెక్షన్ పాయింట్, రూ.12.5 లక్షలతో కోల్డ్ గదిని 75 శాతం సబ్సిడీపై నిర్మిస్తున్నట్లు తెలిపారు. 90శాతం నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు కూడా పూర్తి చేసి త్వరలో పూర్తి చేసి వాటిని రైతులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. వారి వెంట కందుకూరు ఉద్యానవన శాఖాధికారి బ్రహ్మసాయి, మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు, వైఎస్సార్ క్రాంతి పథం అధికారులు ఉన్నారు.


గుడ్లూరులో కోల్డ్ గదిని పరిశీలిస్తున్న అధికారులు

శనగ విత్తనాల పంపిణీ

వలేటివారిపాలెం: మండలంలోని నేకూనాంపురం రైతు భరోసా కేంద్రంలో బుధవారం రైతులకు రబీ సీజన్‌లో భాగంగా శనగ విత్తనాలు 40శాతం రాయితీతో వ్యవసాయాధికారి హేమంత్‌భరత్‌కుమార్ అధ్వర్యంలో పంపిణీ చేశారు. అలాగే శామీరపాలెం రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారి జి. సుధాకర్‌రాజు పంపిణీ చేశారు. హేమంత్‌భరత్ కుమార్ మాట్లాడుతూ మండలంలోశనగ కెఏకె2 రకం 1568 క్వింటాలు, జేజీ–11 రకం 12.4 క్వింటాలు రైతులకు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేశామని, ఇప్పటి వరకు 1580 క్వింటాలు ఏపీ సీడ్స్ ద్వారా రైతు భరోసా కేంద్రాలలో సరఫరాచేసినట్లు ఆయన తెలిపారు. కందుకూరు వ్యవసాయ అధికారి రాము, గ్రామవ్యవసాయసహాయకులు సురేష్, ప్రభు పాల్గొన్నారు.


విత్తనాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు

విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు తీసుకురావాలి

టంగుటూరు: విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు తీసుకొచ్చేలా ఉపాధ్యాయులు అవసరమైన మెళకువలు పాటించాలని తరగతుల కో ఆర్డినేటర్ నాగేంద్ర వదన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు విద్యా బోధనలో నూతన మెళకువలపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు కో ఆర్డినేటర్‌గా జరుగుమల్లి ఎంఈఓ నాగేంద్రవదన్ వ్యవహరించారు. ఓరియంటేషన్ ఆన్ టీచర్స్ ప్రొఫిషియన్సీ డెవలెప్‌మెంట్, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లోని ఫిర్కి యాప్, బ్లెండెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం, టీఈఆర్ఎల్ కార్యక్రమం గురించి వివరించారు. ఎంఈఓ బాలాజీ తెలుగు లెస్సన్ ప్లాన్, స్కూల్ ఇన్‌స్పెక్షన్ గురించి వివరించారు. మర్రిపూడి ఎంఈఓ ప్రసాద్ రెడ్డి ఫ్రీ లెర్నింగ్ కమ్యూనిటీ గురించి వివరించారు. కార్యక్రమంలో అబ్జర్వర్ సమగ్ర శిక్ష ఏఎంఓ రమేష్, ఎంఈఓ శివన్నారాయణ, పాల్గొన్నారు.


టంగుటూరులో శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కో ఆర్డినేటర్ నాగేంద్రవదన్

ముగ్గురు జూదరుల అరెస్టు

వలేటివారిపాలెం: మండలంలోని రామలింగపురం గ్రామ పొలాల్లో బుధవారం కోడి పందేలు ఆడుతున్న సమాచారంతో ఎస్సై మహేంద్ర నాయక్ తన సిబ్బందితో దాడి చేశారు. దాడిలో ముగ్గురిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుంచి 5 బైక్‌లు, రెండు కోళ్లు,మూడుసెల్‌ఫోన్లు, రూ.2,610 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఫ్యామిలీ డాక్టర్ పేదలకు వరం

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ పథకం పేద, మధ్య తరగతి ప్రజల పాలిట వరంగా మారిందని మండల పరిధిలోని కామేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ జి.రేష్మి పేర్కొన్నారు. మండలంలోని చతుకుపాడు సచివాలయ పరిధిలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. చతుకుపాడు సచివాలయ పరిధిలో 71 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులకు, బీపీ, షుగరు వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ మెర్సీ పాల్గొన్నారు.

కొండచిలువ పట్టివేత

మార్కాపురం: పట్టణ శివార్లలోని ఇందిరమ్మ కాలనీ వద్ద జనావాసాల మధ్య సంచరిస్తున్న 15 అడుగుల పొడవున్న భారీ కొండచిలువను ప్రజలు గుర్తించి బుధవారం సాయంత్రం స్నేక్‌క్యాచర్ నిరంజన్‌కు సమాచారం ఇవ్వడంతో పట్టుకున్నాడు. ఇటీవల కాలంలో ఇంత పెద్ద కొండ చిలువను పట్టుకోలేదని, ఇది కోళ్లు, కుందేళ్లు, మేకపిల్లలను తింటోందని తెలిపారు. పాములు, కొండచిలువలు కనిపిస్తే చంపవద్దని తనకు సమాచారం అందించాలని తెలిపారు.


మహానేత వైఎస్సార్‌కు నివాళి..


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు..

సామాజిక సాధికార బస్సు యాత్ర బుధవారం కనిగిరిలో విజయవంతంగా సాగింది. తొలుత నేతలు వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు